నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం శ్రీ సత్యసాయి
ఆదివారం | 23 జూన్ 2024 | పేజీలు 8

### నారా లోకేష్ విద్య, ఐటీ శాఖలకు
# వన్నె తెస్తారు

ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు

**ఆయన ఓవైపు మంత్రిగా, మరోవైపు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తారు**

**మంత్రి నారా లోకేష్ ని కలిసిన పరిటాల శ్రీరామ్**

**లోకేష్‌కు సన్మానం చేసే ప్రయత్నం చేయగా.. ఆయనే తిరిగి పరిటాల శ్రీరామ్ కు సన్మానం**



అనంతపురం, మేజర్ న్యూస్

మంత్రి నారా లోకేష్ కు కేటాయించిన విద్య.. ఐటీ.. ఎలక్ట్రానిక్స్.. ఆర్‌టీజీ శాఖలకు వన్నె తెచ్చే విధంగా ఆయన పని చేస్తారని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

మిగతా 3లో



# కన్న తండ్రే కాలయముడు

**నార్పలలో చిన్నారి పావని హత్య భార్యపై అనుమానంతో కూతురు**

**పావని హత్య చేసిన తండ్రి**

అనంతపురం,మేజర్ న్యూస్ :

నార్పల మండల కేంద్రంలో నార్పల కొత్త బస్టాండ్ కాలనీకి చెందిన పావని రెండు రోజుల క్రితం అదృశ్యమైన విషయం అందరికి తెలిసిందే. పావని ఆచూకీ కోసం పోలీసులు పలు కోణాల్లో విచారణ జరిపారు. చిన్నారి అదృశ్యం అయిన విషయం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో జిల్లా ఎస్పీ గౌతమి శాలి సైతం దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆరేండ్ల పసిపాపను హత్య చేసి నార్పల బస్టాండ్ సమీపంలోని బావిలో పడవేసిన సంఘటన అనంతపురం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఏకంగా జిల్లా ఎస్పీ గౌతమి శాలి మండల కేంద్రమైన నార్పలకు వచ్చి దర్యాప్తును స్వయంగా

మిగతా 2లో

### డయేరియాతో ఏ ఒక్కరూ బాధపడకుండా
# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



అనంతపురం, మేజర్ న్యూస్ :

జిల్లాలో డయేరియాతో ఏ ఒక్కరూ బాధపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డయేరియాపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి ఆయా శాఖల జిల్లా అధికారులు వారి శాఖల పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. డయేరియాపై అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు డయేరియా ప్రభావం, ముందస్తు జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై స్టాప్ డయేరియా క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. పిల్లలకు డయేరియా సోకకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు నీటి పరిశుభ్రత, నీటి కాలుష్యం, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి డయేరియా కేసులు అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. డయేరియాని అరికట్టేందుకు జిల్లాస్థాయిలో మున్సిపల్ కమిషనర్, జిల్లా పరిషత్ సీఈవో, డిఎంహెచ్ఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిసిహెచ్ఎస్, ఇతర జిల్లా అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మెడికల్ అధికారులు అందరూ అనునిత్యం అప్రమత్తంగా ఉండి డయారియా కేసులు, నీటి కాలుష్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మెడికల్ అధికారులకు డయారియా గురించి అవగాహన కలిగేలా, జాగ్రత్త చర్యల గురించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని డిఐఓని ఆదేశించారు. పీహెచ్సీలు, సిహెచ్సిలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్ల స్టాక్ అందుబాటులో ఉంచేలా చెక్ చేయాలన్నారు. డయారియాని అరికట్టేందుకు దశలవారీగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులపై మూత వేసేలా చూడాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జాతరలు, పెద్ద సంఖ్యలో సమావేశాలు నిర్వహించే స్థలాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పన చూసుకోవాలని సూచించారు. డయేరియా సోకకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేసి అవగాహన కార్యక్రమాలు

మిగతా 2లో



### నేటి నుంచి అవధూత
# శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు

**మూడు రోజులపాటు ఉత్సవాలు**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ :

బెలుగుప్ప గ్రామంలో శాంతి దామంలో వెలిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు స్వస్థి శ్రీ క్రోధి నామ సంవత్సరం జ్యేష్ఠ బహుళ విదియ మొదలు చవితి వరకు 2024 సంవత్సరం జూన్ 23, 24, 25వ తేదీలలో (ఆది, సోమ, మంగళ వారాలు) శ్రీ అవధూత శ్రీ ఎర్రితాత 88వ ఆరాధన ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమం వివరాలు 23వ తేదీ జ్యేష్ఠ బహుళ విదియ ఆదివారం నాందీ పూజ సాయంత్రం గణపతిపూజ, గోపూజ, గంగపూజ,

మిగతా 4లో

### సమస్యలు ఉన్నా వాటిని
# అధిగమించి పనిచేశారు..

**జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి**



పుట్టపర్తి మేజర్ న్యూస్:

ఎన్నో సమస్యలు ఉన్నా సిబ్బంది వాటిని అధిగమించి పనిచేయడం వల్లే అన్నింట సక్సెస్ కాగలిగామని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డితెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్నికల సమయంలో బాగా పనిచేసిన డిపిఓ సిబ్బంది, ఎస్బి,కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది,స్పెషల్ పార్టీ,ఏఆర్, బిడి టీం,ఎస్ఓజి ,డిసిఆర్బి సిబ్బందికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్పీ మాధవరెడ్డి సిబ్బందిని అభినందించడంతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. నిబద్ధత క్రమశిక్షణతో పనిచేస్తే ఎటువంటి సవాళ్లనైనా అధికమించవచ్చునని,కొత్త జిల్లా అయిన సిబ్బంది తమకు అప్పగించిన విధులు సక్రమంగా నిబద్ధతతో నిర్వహించారని, నేడు జిల్లాను రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానంలో

మిగతా 4లో



### పచ్చదనం అభివృద్ధితోనే
# పర్యావరణ సమతుల్యం

**సమగ్ర శిక్ష ఏపీసి వై కోమ్ నిధియా దేవి**

అనంతపురం, మేజర్ న్యూస్ :

విరివిగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం అభివృద్ధి చెంది పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందని

మిగతా 3లో



### విజయవాడ కనకదుర్గమ్మను
# దర్శించుకున్న

**కదిరి ఎమ్మెల్యే కందికుంట**

కదిరి, మేజర్ న్యూస్ :

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని శనివారం ఉదయం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దర్శించుకోవడం జరిగింది. అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొనడం జరిగింది. అనంత రం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కందికుంటకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యేగా గెలుపొం దిన అనంతరం కందికుంట అమ్మ వారిని దర్శించుకొన్నారు.

## 'నేను బడికి పోతా' కార్యక్రమంపై ఒకరోజు శిక్షణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక మండల ఎంపీడీవో కార్యాలయం నందు ఎంఈఓ, ఎంపీడీవో, ఈఓఆర్డి, బెలుగుప్ప కాంప్లెక్స్ హెచ్ఎం వారి ఆధ్వర్యంలో నేను బడికి పోతా కార్యక్రమం పై ఎమ్యునేటర్స్ కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేను బడికి పోతా విషయాలను బడి మానేసిన పిల్లలను గుర్తించి మళ్ళి బడిలోకి చేర్పించడం, గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడం, బడి ఈడు పిల్లలందరినీ బడిలోకి చేర్పించి బడి బయట పిల్లలను లేని గ్రామంగా చేయాలని గ్రామ సచివాల వెల్ఫేర్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు, సిఆర్ఎంటి, పిటిఐ, ఐఈఆర్పి లకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరికృష్ణ, ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి, హెచ్ఎం వెంకట ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవచనకర్తకు సత్కారం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అనంత గజగరుడ లక్ష్మీనారాయణ స్వామి(తగ్గుదేవాలయం) ఆలయంలో ప్రవచన కర్త అనుంపల్లి భాస్కరరావును భక్తులు శనివారం ఘనంగా సత్కరించారు. గత రెండున్నర సంవత్సరాలు పాటు వివేక చూడమని గ్రంధ పురాణ ప్రవచనం సాగిస్తున్నారన్నారు. ఆ గ్రంధం ముగింపు ఉత్సవం సందర్భంగా ప్రవచన కర్తను సన్మానిం చారు. అలాగే ఆలయంలో గత 40 ఏళ్లుగా పురాణాలు, ఉపనిషత్తులు, ఇతర పుస్తకాలలోని పద్యాలు వినిపించి విశదీకరించేవారన్నారు. ఎలాంటి లాభపేక్ష ఆశించకుండా ఉచితంగా ఉపన్యాసం చెప్పడం సంతోషదాయకమని భక్తులు కొనియాడారు. ఆలయ అర్చకులు విశ్వనాథశర్మ, శాంతారాం, తల్లం లత, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిపై తనయుడి దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కళాకారుల కాలనీలో తండ్రి పై తనయుడు దాడి చేసిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. కళాకారుల కాలనీకి చెందిన ఆదినారాయణ అనే వ్యక్తి పై అతని కుమారుడు పవన్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. పనులు చేసుకుంటూ జీవనం సాగించుకోవాలని మందలించడంతో ఒక్కసారిగా అతనిపై కట్టెతో దాడి చేసినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తిపై దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని బుక్కరాయసముద్రం మండలం కేకే అగ్రహారం గ్రామానికి చెందిన రామచంద్ర అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన పెద్ద లక్ష్మన్న వీరప్ప లు రోకలిబండతో దాడి చేసి గాయపరిచిన సంఘటన శనివారం రాత్రి చోటుచేస్తుంది. దీంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఫెయిల్యూర్‌లో ఒక గెలిచే దారి పుస్తక ఆవిష్కరణ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** హిందూ పురం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ రచయిత్రి మద్దూరు ప్రగతి రచించిన పుస్తకావిష్కరణ సభ అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో జరిగింది. డాక్టరేట్ పట్టా సాధన కోసం, ఆమె చేసిన పరిశోధన అనుభవాలను ప్రతి ఫెయిల్యూర్ లో ఒక గెలిచె దారి అనే గ్రంథం గా రచించారు. ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. హుస్సేన్ రెడ్డి ఒక పరిశోధకురాలగా, కళాశాల ప్రిన్సిపాల్ గా, రచయిత్రిగా ప్రగతి నిబద్ధతను కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.సి.ఆర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సైన్స్ పుస్తకాన్ని చాలా సరళమైన శైలిలో రాశారని వివరించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన మానవ హక్కుల నాయకులు ఎ.చంద్రశేఖర్ సాధారణంగా డాక్టరేట్ పట్టా పొందిన పుస్తకాలు ప్రచురణ కావడం



చూస్తూ ఉంటాము. కానీ పరిశోధనలోని అనుభవాలను పుస్తకంగా ప్రచురించడం ఇదే మొదటి సారి అని అన్నారు. ప్రతి పరిశోధన సామాజిక ప్రగతి కొరకు జరుగుతుంది. పరిశోధకుల గురించి సమాజానికి పెద్దగా తెలీదు. ఆ లోటును ఈ పుస్తకం కొంతయినా తీర్చగలదని మైక్రోబయాలజీ అధ్యాపకురాలు. హెచ్.పల్లవి పుస్తకాన్ని సమీక్ష చేశారు. ప్రముఖ వైద్యులు గెయానంద్ మాట్లాడుతూ సైన్స్ పరిశోధనల ద్వారా జరిగే అభివృద్ధి ని వివరించారు. కార్యక్రమం లో అధ్యాపకులు సుధామ వంశీ, ఉషారాణి, శివరాం, ఆచార్య వెంకట రమణ , విద్యార్థులు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాల ఆరవ సెమిస్టర్ ఫలితాలు విడుదల...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆరవ సెమిస్టర్ ఫలితాలను ఎస్కే యూనివర్సిటీ ఉపకులపతి హుస్సేన్ రెడ్డి శనివారం విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్కే యూనివర్సిటీ ఎగ్జామ్స్ డీన్ రమణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ లోకేష్, కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ చలపతి, విభాగాధిపతులు ఇతర అధికారులు పాల్గొన్నారు. పరీక్షల ఫలితాల్లో ఆర్ట్స్ లో 94 శాతం, కామర్స్ లో 99 శాతం, సైన్స్ లో 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే రెండవ, నాలుగవ, ఆరవ సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలను కూడా విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో పరీక్షల విభాగం అధికారులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

›› మొదటి పేజీ తరువాయి

నిర్వహించాలని మెడికల్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు వేడి నీళ్లు కాచి తాగే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిపిఓ ప్రభాకర్ రావు, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పీవిఎస్ఎన్ మూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డిఐఓ యుగంధర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూదన్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, మైన్స్ డిడి నాగయ్య, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## కెయం షకీల్ షఫీ కు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ సీసీసీ అధ్యక్షులు, అల్ హజ్ కే ఎం షకీల్ షఫీ కి రాష్ట్ర ముతవల్లి అసోసియేషన్ వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు గా నియమించిన శుభ సందర్భంగా వారి స్వగృహం నందు పూల మలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపటం జరిగింది. ముస్లిం మైనార్టీ ల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలో ఎనలేనివని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షుడిగా మరోసారి ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు షౌకత్ ఖాన్, బాషా, షైక్ నూర్ తదితరులు పాల్గొన్నారు.



# కన్న తండ్రే కాలయముడు

›› మొదటి పేజీ తరువాయి

పర్యవేక్షించారు. శింగనమల సీఐ శ్రీధర్ ,ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి తమదైన శైలిలో విచారణ చేయగా పసిపాప పావనిని హత్య చేసింది ఆ అమ్మా యి తండ్రి గణేష్ గా పోలీసుల విచారణలో వెల్లడైంది. దీంతో గణేష్ ని అదుపులోకి తీసుకున్న



పోలీసులు విచారించగా చిన్నారి పావని తనకు పుట్టలేదని, తన భార్య వివాహేతర సంబంధంతో ఈ చిన్నారికి జన్మనిచ్చినట్లు గణేష్ అనుమానం వ్యక్తం చేశాడు. రోజురోజుకు అనుమానం పెను భూతమై ముక్కుపచ్చలారని పావనిని హత్య చేసినట్లు తెలుస్తోంది. తన భార్యకు ఇతరులతో వివాహేతర సంబంధం ఉందని గణేష్ పోలీసుల విచారణలో తెలిపాడు. పాఠశాలలో చేర్పించే దగ్గర నుండి, ప్రతి విషయంలోనూ తన భార్య పెత్తనాన్ని సహించలేకపోయానని గణేష్ పోలీసులకు వివరించాడు.



### ఏరువాక పౌర్ణమి సందర్భంగా

# ఎద్దులకు పూజలు

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు తమ ఇళ్లలో పెంచుకుంటున్నటువంటి ఎద్దులకు పూజలు చేసి అనంతరం పొలాల్లో దించడానికి సిద్ధం చేసుకుంటున్నారు. సాయంకాలం గ్రామ మొదట్లో ఉన్న ఊరు వాకిలి దగ్గర ఎద్దులను పోరాట కోసం వదలడమైనది. ఎవరిదైతే మొదటిగా వెళ్లి తాడు తెంచుతాయో ఆ ఎద్దులను పూలతో అలంకరించి గ్రామం మొత్తం ఊరేగింపు చేసి పండగ జరుపుకుంటారు. రైతులకు ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఒక మోస్తారు వర్షాలు పడడంతో ఆనందం వ్యక్తం చేశారు. మరికొన్ని రోజుల్లో విత్తనానికి రెడీ చేసుకున్న సందర్భంలో పొలాల్లో పూజలు చేసుకొని ఎద్దులు దించడం ఆనవాయితీగా వస్తుంది. మండలంలోని చాలా గ్రామాల్లో పండగ వాతావరణం కనిపించింది.

### నారా లోకేష్ విద్య, ఐటీ శాఖలకు

# వన్నె తెస్తారు

▸▸ మొదటి పేజీ తరువాయి

మంత్రి నారా లోకేష్ ని కలిశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో లోకేష్ కు సన్మానం చేసేందుకు పరిటాల శ్రీరామ్ శాలువా కప్పేందుకు ప్రయత్నించగా.. లోకేష్ తిరిగి పరిటాల శ్రీరామ్ కే శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాల గురించి చర్చించారు. రెండు నియోజకవర్గాల్లో మంచి మెజార్టీ రావడంపై లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత టిడిపి హయాంలో నారా లోకేష్ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు.. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కీలకమైన విద్య ఐటీ శాఖలు నారా లోకేష్ కు అప్పగించడం శుభ పరిణామం అన్నారు. ఆయన విద్య, ఐటీ శాఖలో కీలక మార్పులు తీసుకొస్తారని.. కచ్చితంగా యువత భవిష్యత్తు మార్చే విధంగా అడుగులు వేస్తారని అన్నారు. మరోవైపు పార్టీని కూడా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తారని... పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి లోకేష్ ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందని శ్రీరామ్ అన్నారు.







బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవ వేడుకలలో హాస్పిటల్ ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రిటైర్డ్ ఐజి ,రాష్ట్ర టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

### విద్యావ్యవస్థ బాగు పడాలంటే

# 117 జీవో రద్దు కావాలి

### ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో విద్యా వ్యవస్థ బాగుపడాలంటే పాఠశాలల విలీనానికి కారణం అయిన 117 జీవో ఖచ్చితంగా రద్దు కావాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ అన్నారు. గత ప్రభుత్వం లో అనాలోచితంగా విడుదల చేసిన 117 జీవో వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్య లో ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులు, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 6,7,8 తరగతులు ఉన్నత పాఠశాలల్లో విలీనం కావడం వల్ల విద్యార్థులు కాలినడకతో ఉన్నత పాఠశాలలకు వెళ్లలేక బడి మానేయడం జరిగిందని అన్నారు. పాఠశాలల విలీనం తో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు వేల సంఖ్యలో రద్దు కావడం వల్ల డిఎస్సీ లో టీచర్ పోస్టులు తగ్గాయని అన్నారు. నాడు - నేడు కార్యక్రమం ద్వారా వేల సంఖ్యలో పాఠశాలలకు ఎన్నో మౌళిక సదుపాయలు కల్పించిన తర్వాత ఆ పాఠశాలలను విలీనం చేయడం వల్ల తరగతి గదులు నిరూపయోగంగా మారాయని అన్నారు. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాద యాత్ర సందర్భంగా 117 జీవో ను రద్దు చేసి విద్యావ్యవస్థను గాడిలో పెడతానని మాట ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రం లో విద్యావస్థ కుంటు పడడానికి కారణం అయిన 117 జీవో ను వెంటనే రద్దు చేసి విలీనం అయిన పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

### సివిల్ ఇంజనీరింగ్

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలో 1994-98 సంవత్సరం లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు ఎన్టీఆర్ ఆడిటోరియం లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మాజీ యూపీఎస్సీ మెంబర్ ఆచార్య వై. వెంకట రామి రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం ఆచార్య వై. వెంకట రామి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడం మా అదృష్టమని, పూర్వ విద్యార్థులు కళాశాలకు పట్టు కొమ్మల్లాంటి వారని తెలిపారు. ఇప్పుడు చదువుతున్నటువంటి విద్యార్థులకు మీ అనుభవాలు మీ సలహాలు, చూచనలు ఎప్పటికి ఉండాలని కోరారు. అల్యూమిని అసోసియోషన్ కళాశాలకు బలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ మాట్లాడు తూ.. ఈ కళాశాల వలనే అనేక మంది అనేక మంచి మంచి పదవులు అధిరోహించనని, కుటుంబంతో కలిసినటువంటి అనుభూతి ఉంటుందని తెలిపారు. ఈ కళాశాలలో చదివినటువంటి విద్యార్థు లు ఇతర దేశాలలో ఉద్యోగం చేయడం వలన కళాశాలకు మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. యూనివర్శిటి అభివృద్ధి లో అల్యూమిని సభ్యుల సలహాలు, సూచనలు ఎప్పుడు తీసుకుంటామని తెలిపారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులను గైడ్ చెయ్యాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ మాట్లాడుతూ. ఈ కళాశాలలో చదివిన వారు అనేక గొప్ప గొప్ప పదవులలో ఉన్నారని, పూర్వ విద్యార్థులు చాలా నిబద్ధత కలిగిన వారని తెలిపారు. పూర్వ విద్యార్థులు కళాశాల కళాశాలకు తోడుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. , ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

అనంతరం పూర్వ విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో అల్యూమిని డైరెక్టర్ ఆచార్య పి. సుజాత, ఆచార్య సి. శోభ బిందు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, ఆచార్య యస్. కృష్ణయ్య, ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, డాక్టర్ జి. మమత, డాక్టర్ కే.యఫ్. భారతి, డాక్టర్ అజిత, డాక్టర్ కళ్యాణి రాధా, మాజీ ఆచార్యులు వి. శంకర్, పి.డి. ఆచార్య బి. దిలీప్, పూర్వ విద్యార్థులు మల్లికా రెడ్డి, మనీష్ పంపత్వార్, (డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్షియల్ ప్లానింగ్), శ్రీ సాయి కిరణ్ (సీనియర్ డైరెక్టర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ సస్టైనబిలిటీ సొల్యూషన్స్), కిరణ్ నల్లగొండ (సీనియర్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్), రామకృష్ణ భరద్వాజ్, బి. ప్రసాద్ ఎన్. సతీష్, వి. చంద్ర మౌళి, యల్. హరి, బి. మిథున్ గోపాల్, భోధన, భోధనేతర సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

### పచ్చదనం అభివృద్ధితోనే

# పర్యావరణ సమతుల్యం

▸▸ మొదటి పేజీ తరువాయి



సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త శ్రీమతి వై కోమ్ నిదియాదేవి అభిప్రాయ పడ్డారు. స్థానిక సమగ్ర శిక్ష కార్యాలయంలో ఏపీ సి ఆధ్వర్యంలో సమకశిక్ష ఉద్యోగులు మొక్కలు నాటారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లాంటి కరువు జిల్లాలలో విరివిగా మొక్కలు పెంచడమే సమస్యకు పరిష్కారం అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల్లో చెట్ల పెంపకం పట్ల చైతన్యాన్ని ఆసక్తిని పెంపొందించాలన్నారు. నీడనిచ్చి పచ్చదనాన్ని పెంపొందించే మొక్కలతోపాటు పశుపక్షాధులకు ఫలాలను అందించే వృక్షాలను కూడా నాటాలన్నారు. సమగ్ర శిక్ష కార్యాలయ ప్రాంగణంలో శనివారం 50 కి పైగా మొక్కలను నాటారు. చింత, వేప, సీతాఫలం, నేరేడు, కానుగ తదితర 50 కి పైగా మొక్కలు నాటి వాటికి నీటిని అందించారు. ఈ కార్యక్రమం లో ఏపీసితోపాటు సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు ని విజయవాడలో గౌరవపూర్వకంగా కలసి సత్కరించిన పరిటాల సునీతమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు ని అసెంబ్లీలో మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు రాయల్ మురళీమోహన్ జేయల్ మురళీధర్ జూనియర్ పవన్ కళ్యాణ్ సినీ ఆర్టిస్ట్ రాజేంద్రప్రసాద్ కలిశారు





నేటి నుంచి అవధూత

# శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ధ్వజరోహణము, స్వస్తిపుణ్యహవాచనము రాత్రి నంది వాహన సేవ 24వ తేదీ జ్యేష్ఠ బహుళ తదియ సోమవారం "శ్రీవారి ఉత్సవం" ఉదయం 8 గంటల నుండి అభిషేకంలు, బిల్వార్చన పల్లికీ సేవ సాయంత్రం 4గంటల నుండి స్వామివారికి 'శేషతల్ప అలంకారము'లో పవిత్ర దర్శనము, అర్చనలు రాత్రి 10గంటల నుండి వైభవోపేతముగా పురువీదుల గుండా "శ్రీ ఎర్రితాత ప్రభోత్సవము ఊరేగింపు" 25వ తేదీ జ్యేష్ఠ బహుళ చవితి మంగళవారం ఉట్ల పరుష ఉదయం అభిషేకం అర్చనలు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం 5 గంటల నుండి స్వామివారికి "చత్ర ప్రభ అలంకారము" అర్చనలు ఉట్ల పరుష రాత్రి 8 గంటలకు శ్రీ మంజునాథ, శ్రీ ఆగులూరేశ్వర, శ్రీ ఆంజనేయ, శ్రీ మారెమ్మ దేవతా భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ శ్రీ ఎర్రితాత కోలాట బృందం" చే కోలాట కార్యక్రమంలు నిర్వహించబడును అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శాంతి ధామం నందు జరుగు విశేష కార్యక్రమాలు పల్లకి సేవ ప్రతినెల అమావాస్య రోజు రాత్రి పల్లకీ సేవ జరుగును ఈ రోజున అభిషేకములు అన్నదానం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉండును గుడిలో నిద్ర చేయు వారికి అన్న ప్రసాదము, వసతి సౌకర్యాలు ఉండును భక్తులు విశేషంగా పాల్గొని తమ కోరికలు నెరవేర్చుకొనుచున్నారు.

నంది వాహన సేవ ప్రతినెల పౌర్ణమి రోజు రాత్రి 7:30 గంటలకు జరుగును. త్రిమూర్తి దర్శనం ప్రతి సంవత్సరం కార్తీక, మాఘమా సములందు సోమవారం రోజులలో ఒకే ప్రయాణంలో బెలుగుప్ప- రాంపురం - చెళ్ళగురికి శ్రీ ఏర్రితాత స్వాముల దివ్య దర్శనం నందు భక్తులు విరివిగా పాల్గొంటున్నారు, ఏకాదశ వార రుద్ర ప్రదక్షిణ 11 సోమవారములు స్వామివారి గుడి ప్రదక్షిణచేసి రోగవిముక్తులగుచున్నారు ఆరాధనోత్సవములు ప్రతి సంవత్సరం జ్యేష్ట బహుళ విధియ నుండి చవితి వరకు జరుగును ఈరోజుల్లో విశేష పూజలు ఉత్సవము ఉట్ల పరుష జాతర జరుగును కావున శ్రీ ఎర్రితాత భక్తులు అధిక సంఖ్యలో ఆరాధనోత్సవాలలో పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలిపారు.





స్పీకర్, హెూం మంత్రిని

# కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి..

**అసెంబ్లీ సమావేశాల అనంతరం స్పీకర్‌కు ఘనంగా సన్మానం**

**హెూం మంత్రి వంగలపూడి అనితతో మర్యాదపూర్వక భేటీ**

**నియోజకవర్గంలో పలు అంశాల గురించి చర్చ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ విజయవాడలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హెూం మంత్రి వంగలపూడి అనితని కలిశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆయన ఆయన స్పీకర్ ని కలిసి ఘనంగా సత్కరించారు. అన్న ఎన్టీఆర్ పిలుపును అందుకుని రాజకీయాల్లోకి అయ్యన్న.. అతిచిన్న వయస్సులోనే శాసనసభకు వచ్చారని ఈ సందర్భంగా దగ్గుపాటి అన్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా ఇలా ఎన్నో పదవులు చేపట్టారని . పార్టీ ఏ ఆదేశాలిచ్చినా... అవకాశమిచ్చినా సద్వినియోగం చేసుకున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు రాజకీయ ప్రయాణం మాలాంటి వారికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16 వ శాసనస భాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో అసెంబ్లీలో ప్రజా సమస్యలపై హుందాతనమైన చర్చలు, పరిష్కారాలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు హెూం మంత్రి వంగలపూడి అనితను దగ్గుపాటి కలిశారు. ఆమెతో మర్యాదపూర్వక భేటీ అనంతరం ఘనంగా సత్కరించారు. జిల్లా కేంద్రం కావడంతో నియోజకవర్గంలోని అంశాలు గురించి ఆరా తీశారు. మహిళ పోలీస్ స్టేషన్ తో పాటు శాంతిభద్రతల అంశం గురించి కూడా చర్చించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని అనిత అన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పదవుల కేటాయింపు చూస్తే ఆ పదవులకే ఒక కొత్త కళ వచ్చినట్టుందని ఆయన అభిప్రాయపడ్డారు. గత వైసిపి ప్రభుత్వం లో కేవలం పేరుకే మంత్రులు ఇతర పదవులు ఉండేవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

బాలుడికి పాము కాటు..

# కనిపించని లక్షణాలు



**సాధారణ లక్షణాల కంటే భిన్నమైన సమస్యలు**

**మామూలే అనుకున్న తల్లిదండ్రులు**

**పరిస్థితి విషమించడంతో కిమ్స్ సవీరాకు తరలింపు**

**సరైన చికిత్సతో కాపాడిన పిల్లల వైద్యుడు డాక్టర్ మహేష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సాధారణంగా పాము కాటు వేస్తే నోటి వెంట నురగలు రావడం, నరాలకు సంబంధించిన సమస్యలు బయ టపడటం లాంటివి ఉంటాయి. కానీ, ఇలాంటి లక్షణాలేమీ లేకుండా.. మామూలుగా కడుపునొప్పి, వాంతులు మాత్రమే ఉంటే దాన్ని పాము కాటుగా తల్లిదండ్రులే కాదు, సాధారణ వైద్యులు కూడా గుర్తించలేరు. సరిగ్గా ఇలాంటి ఘటనే అనంతపురంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ ఎ. మహేష్ తెలిపారు.

"12 ఏళ్ల బాలుడు ఊపిరి సరిగా అందని పరిస్థితిలో అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికి అతడి ఆక్సిజన్ శాచ్యురేషన్ కేవలం 66% మాత్రమే ఉంది. చెస్ట్ ఎక్స్‌రే తీసి చూస్తే, న్యుమోనియా లక్షణాల లాంటివి కొన్ని కనిపించాయి. కానీ, ఒక రోజు ముందువరకు బాబుకు ఎలాంటి ఇబ్బందీ లేదు. అంటే న్యుమోనియాలో కనిపించే జ్వరం, దగ్గు, జలుబు లాంటివి ఒక్కటి కూడా లేవు. కానీ ఆక్సిజన్ శాచ్యురేషన్ బాగా తక్కువగా ఉండటంతో ముందుగా వెంటిలేటర్ అమర్చి, చికిత్స మొదలుపెట్టాం.

ఆ తర్వాత అసలు ఏం జరిగిందని ఆరా తీశాం. ముందుగా అర్ధరాత్రి 2 గంటల సమయంలో బాబుకు తీవ్రంగా కడుపునొప్పి వచ్చింది. ఆ తర్వాత వాంతులు కావడం మొదలుపెట్టాయి. తెల్లవారు జామున గంటల సమయంలో గొంతు కూడా నొప్పి అనిపించడంతో స్థానికంగా ఉన్న ఒక ఆస్పత్రికి తీసుకెళ్లారు. లక్షణాలు చూసిన అక్కడి వైద్యులు పేగుల్లో ఏదో సమస్య అయి ఉంటుందని భావించి, అందుకు సంబంధించిన మందులు ఇచ్చారు. తర్వాత కొన్ని గంటల పాటు బాగానే ఉన్న బాబుకు.. ఆ తర్వాత ఊపిరి అందని పరిస్థితి ఏర్పడింది. దాంతో వెంటనే కిమ్స్ సవీరా ఆస్పత్రికి తరలించారు. ఈ లక్షణాలన్నీ చూస్తే తప్పనిసరిగా బాబును పాము కాటేసి ఉంటుందన్న నిర్ధారణకు వచ్చాం. సాధారణంగా పాము కాటు వేస్తే నోటివెంట నురగలు రావడం, నరాలు చచ్చుబడిపోవడం లాంటి కొన్ని లక్షణాలు ఉంటాయి. కానీ, కొన్నిరకాల పాములు కాటు వేస్తే మాత్రం ఇలా ఉండకపోగా.. వేరే లక్షణాలు కనిపిస్తాయి.

పాము కాటు అని నిర్ధారణ కావడంతో బాబుకు ముందుగా పాము విషానికి విరుగుడు అయిన ఏఎస్‌వీ (యాంటీ స్నేక్ వీనం) ఇంజెక్షన్లు ఇచ్చి, దాంతోపాటు కాల్షియం కూడా ఇవ్వడంతో రెండు రోజుల తర్వాత బాబు పూర్తిగా కోలుకున్నాడు. అతడి ఆక్సిజన్ శాచ్యురేషన్ కూడా సాధారణ స్థాయికి రావడంతో వెంటిలేటర్ తొలగించి, రెండు రోజుల్లోనే డిశ్చార్జి చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు ఎవరైనా కింద పడుకుని, లేవగానే తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ, ఆ తర్వాత ఇతర సమస్యలు కూడా మొదలైతే దాన్ని పాముకాటుగా అనుమానించి, వెంటనే తగిన చికిత్స అందజేయాలి. ఆలస్యం అయ్యేకొద్దీ పరిస్థితి విషమిస్తుంది" అని డాక్టర్ మహేష్ వివరించారు.



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు

**తెలిపిన జనసేన జిల్లా అధ్యక్షులు అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ టీసీ వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, అటవీ, గ్రామీణ అభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ల మంత్రిగా స్నేహితులైన జనసేన రాష్ట్ర అధ్యక్షులు, పిఠాపురం శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ ను అనంతపురం జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి.సి. వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరుణ్, మధుసూదన్ ను పవన్ ఆప్యాయంగా పలకరించి, అనంతపురం జిల్లా సమస్యల గురించి ఆరాదీశారు. అనంతపురము జిల్లాలో జనసేన పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

# సమస్యలు ఉన్నా వాటిని అధిగమించి పనిచేశారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

నిలపగలిగామన్నారు. ఎన్నికలముందు జిల్లాలో పర్యటించిన విఐపిలు, వివిఐపీల కార్యక్రమాలలో, శాంతి భద్రతలలో ఎటువంటి సంఘటనలు తలెత్తకుండా బాగా పనిచేశారని అదే స్ఫూర్తితో ఎన్నికలలో కూడా బాగా విధులు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా జిల్లా పోలీస్ శాఖ యంత్రాంగం పని చేసిందన్నారు.

సమిష్టి కృషితో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించగలిగామన్నారు. జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు ,సిబ్బంది సమిష్టి కృషి వల్లే శ్రీ సత్యసాయి జిల్లాకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. భవిష్యత్తులో బాగా పనిచేసి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. సిబ్బందిని ఎప్పటికప్పుడు ఎస్పీ ప్రోత్సహిస్తూ విధులలో సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని వారి సహకారంతోనే ఈరోజు మేము జిల్లాలో బాగా పని



సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

చేయగలిగామని సిబ్బంది తెలియజేశారు. మునుముందు ఎస్పీ ఆదేశాలను పాటిస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఏవో సుజాత, సీసీ రాఘవేంద్ర, సూపరిెంట్ సరస్వతి, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీహర్ష, ఆర్ఐ లు రవికుమార్,వలి,ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, డిపిఒ సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు ఉద్యోగమేళా..

– ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్వంలో ఫ్యూషన్ మైక్రో ఫైనాన్స్ సంస్థ ఉద్యోగమేళా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ మరియు ఫ్యూషన్ మైక్రో ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో 24.06.2024 (సోమవారం) స్థానిక లిఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్‌డిట స్టేడియం ఎదురుగా, అనంతపురము నందు లిఇంటర్ పాస్, డిగ్రీ పాస్ / ఫెయిల్ అయిన 20 – 32 సంవత్సరముల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో ఎంపిక కాబడిన అభ్యర్థులు అనంతపురము, సత్యసాయి జిల్లాలోని (గుంతకల్, రాయదుర్గం, అనంతపురము, తాడిపత్రి, పెనుగొండ, కదిరి, గోరంట్ల, హిందూపురం, కళ్యాణదుర్గం, ఉరవకొండ మొదలగు) ఫ్యూషన్ మైక్రో ఫైనాన్స్ ఎన్ బీ ఎఫ్ సి సంస్థ బ్రాంచులలో పని చేయవలసి వుంటుంది. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలసరి జీతము రూ.15,000 నుండి రూ.20,000 వరకు వుంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెసూమ్ / బయోడేటాతో 24.06.2024వ తేదీన హాజరుకావలెను. కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఉద్యోగ అవకాశములను ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని గౌని పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రమణ శనివారం పాఠశాలను సందర్శిం చచారు. అనంతరం విద్యార్థు లకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిం చారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారా లేదా అని ఆరా తీశారు . ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ రియాజ్, సిఆర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటి సంక్షేమ పోస్టుమెట్రిక్ వసతి గృహ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**– జిల్లా మైనారిటి సంక్షేమ అధికారి జి.రామసుబ్బారెడ్డి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము నగరంలోని మైనారిటి సంక్షేమ శాఖ పోస్టుమెట్రిక్ వసతి గృహంలో 2024–25 విద్యా సంవత్సరానికి ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రీ చదువుతున్న బాలుర మైనారిటి విద్యార్థుల ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ ఏడి జి. రామసుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురము నగరానికి ఐదుకిలోమీటర్లు, ఆపైన దూరం ఉండి నగరానికి వచ్చి చదువుతున్న విద్యార్థులు అర్హులని, విద్యార్థులు తమ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు తీసుకువచ్చి ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం సెల్ నెం. 9666955006కు సంప్రదించాలని తెలిపారు.

# సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారం కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురము మేజర్ న్యూస్ : 2025 సంవత్సరానికి సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారం కోసం ఆన్‌లైన్ దరఖాస్తు ఆహ్వానించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో తెలిపారు. విపత్తు నిర్వహణ రంగంలో వ్యక్తులు , సంస్థలు చేసిన అద్భుతమైన కృషిని గుర్తించేందుకు భారత ప్రభుత్వం "సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్" పేరుతో వార్షిక అవార్డును నెలకొల్పిం దన్నారు. ఈ అవార్డులను సుభాష్ చంద్రబోస్ జయంతి రోజున ప్రకటిస్తారన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవార్డులను ప్రతి సంవత్సరం జనవరి 23న ఒక సంస్థకు లేదా ఒక వ్యక్తికి వరుసగా రూ. 51 లక్షలు/5 లక్షల నగదు పురస్కారాలను అందజేస్తారన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తును పూరించే ప్రక్రియ 01.07.2024 నుండి 31.08.2024 వరకు గడువు ఉంటుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ సంబంధిత వెబ్‌సైట్‌లోఅందుబాటులో ఉంటుందన్నారు. అర్హులైన వారు పూర్తి వివరాలతో దరఖాస్తులను నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఊడిపడిన బిఎస్ఎన్ఎల్ టవర్ కడ్డీలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ని సత్యమ్మ సర్కిల్ బిఎస్ ఎన్ఎల్ వారు మిద్దెపై ఏర్పాటు చేసిన సెల్ టవర్ కడ్డీలు అకస్మా త్తుగా శనివారం ఊడి పడ్డాయి. టవర్కు ఏర్పాటుచేసిన వినుప నిచ్చన్ విరిగిపోవ డంతో ఆ ప్రాంతంలోని



వారు తీవ్రభయాం దోళన వ్యక్తం చేశారు. మరోవైపు టవర్ కిందనే విద్యుత్ లైన్ ఉండడంతో ఈ ఆందో ళన మరింత ఎక్కు వైంది. టవర్ కూలు తుందేమో అన్న ఆందోళన సైతం అక్కడి ప్రజలు కాసింత ఆందోళన చెందారు. ఈ విషయం తెలుసు కున్న సంబంధిత బిఎస్ఎన్ఎల్ అధికా రులు పరిశీలించారు. కూలిపోయిన నిచ్చె నుకు మరమ్మ తులు చేయాలని , బిఎస్ఎన్ ఎల్ సేవలకు అంత రాయం కలగ కుండా చూడాలని మండల కేంద్ర వాసులు డిమాండ్ చేశారు.

# అనంత చరిత్ర రష్యాలోని బ్రిక్స్ లైబ్రరీలో నిక్షిప్తం

## – అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురానికి సంబంధించిన చరిత్రను రష్యాలోని బ్రిక్స్ లైబ్రరీలో ఉంచడానికి అవకాశం ఏర్పడిం దని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం పేర్కొన్నా రు. రష్యా పర్యటనలో భాగంగా శనివారం ఆయన పలు కార్యక్రమా ల్లో పాల్గొన్నట్లు తెలిపారు. "అనంతపురం ద జెమ్ అఫ్ రాయలసీమ " పేరుతో ముద్రించినటువంటి పుస్తకాన్ని కజాన్ మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించి బ్రిక్స్ లైబ్రరీలో ప్రదర్శనకు ఉంచడం అనంత పురం చరిత్ర అంతర్జాతీయ స్థాయిలో ఉన్న వారు కూడా తెలుసుకో వడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఈ పుస్తకంలో అనంతపురం నగరంతో పాటు జిల్లాలోని ప్రముఖ చారిత్రక ప్రదేశాలకు సంబంధిం చిన వివరాలను పొందుపరిచామన్నారు. విజయనగర సామ్రాజ్యంలో అనంతపురం, పెనుగొండ రాజధాని గురించి అందులో వివరాలను నమోదు చేయడంతో ఆ చరిత్ర ఆ దేశంలోని ప్రజలకు కూడా తెలిసే అవకాశం ఏర్పడిందన్నారు. అనంతపురం నగరంలో పాలకవర్గం ఎలా ఏర్పాటు అవుతుంది, మేయర్ అధికారాలు, పరిపాలన వివరాలను పొందుపరిచామన్నారు. ప్రస్తుతం అనంతపురం నగరంలో జరుగుతున్నటువంటి పలు కార్యక్రమ వివరాలను కూడా అందులో తెలిపామన్నారు. రష్యా దేశంలో అనంతపురం తరపున ప్రత్యేకంగా మొక్కలు నాటామని ఆ మొక్కకు అనంతపురం మేయర్ నాటినట్లు వివరాలు నమోదు చేశారు. అనంతపురం మేయర్‌గా అనంతపురం ఘన చరిత్రను రష్యాలోని బ్రిక్స్ దేశాల మేయర్ల సదస్సులో తెలియ జేయడానికి అద్భుత అవకాశం నాకు దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం నగర ప్రజలకు, నాకు మేయర్ గా అవకాశం కల్పించినటువంటి జగన్మోహన్ రెడ్డికి, అనంత వెంకటరామిరెడ్డికి, నగర పాలకవర్గానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

# గుమ్మనూరు విజయంపై 101 కొబ్బరికాయలు సమర్పణ

## – సొరకాయలపేటలో సంబరాలు

**– టీడీపీ కార్యకర్తను పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్**



పామిడి, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గంలో తెలుగుదే శం పార్టీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం విజయ కేతనం ఎగురవే యడంపై సొర కాయల పేటలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సాయం త్రం ఎమ్మెల్యే తన యుడు గుమ్మనూరు ఈశ్వర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 కొబ్బరికా యలను కొట్టి మొక్కు తీర్చుకున్నారు. పీర్లచావిడిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. టీడీపీ నాయకుడు వీరారెడ్డి ఇంట్లో కేక్ కట్ చేసి సంబరాలు జరు పుకున్నారు.

**టీడీపీ కార్యకర్తను పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్**



రాష్ట్రంలో టీడీపీ విజయఢంకా మోగించడంతో ఈనెల 4న విజయోత్సవ ర్యాలీలో ప్రమాదానికి గురైన టీడీపీ కార్యకర్త రమేష్ గౌడ్‌ను శనివారం సాయంత్రం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పరామ ర్శించారు. కాలు శస్త్ర చికిత్సపై ఆరా తీశారు. యోగక్షేమా లు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు బొమ్మా మోహన్ కృష్ణ, నాయకులు ఆర్ఆర్ రమేష్ మాజీ సర్పంచు శ్రీనివాసులు, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# ప్రవచనకర్తకు సత్కారం..



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అనంత గజగరుడ లక్ష్మి నారాయణస్వామి (తగ్గుదేవాలయం) ఆలయంలో ప్రవచన కర్త అనుం పల్లి భాస్కరరావును భక్తులు శనివారం ఘనంగా సత్కరించారు. గత రెండున్నర సంవత్సరాలు పాటు వివేక చూడమని గ్రంధ పురాణ ప్రవచనం సాగిస్తున్నారన్నారు. ఆ గ్రంధం ముగింపు ఉత్సవం సం దర్భంగా ప్రవచన కర్తను సన్మానిం చారు. అలాగే ఆలయంలో గత 40 ఏళ్లుగా పురాణాలు, ఉపనిషత్తులు, ఇతర పుస్తకాలలోని పద్యాలు వినిపించి విశదీకరించేవారన్నారు. ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా ఉచితంగా ఉపన్యాసం చెప్పడం సంతోషదాయకమని భక్తులు కొనియాడారు. ఆలయ అర్చకులు విశ్వనా థశర్మ, శాంతారాం, తల్లం లత, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని శనివారం నాడు విజయవాడలోని మంత్రి స్వగృహము నందు బీజేపీ నాయకులు శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి మేడం వరప్రసాద్, హిందూ పురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్,కిసాన్ మోర్చ జోనల్ ఇంచార్జీ చంద్రశేఖర్, పట్టణ మాజీ అధ్యక్షులు వి.శంకర్‌లు మర్యాద పూర్వకముగా కలసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలను అంద జేశారు. అదేవిధంగా హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి లోని సౌకర్యాల లేమి, సిబ్బంది కొరత తదితర సమస్యల గురించి వివరించి వాటి పరిష్కారం గురించి కోరగా ఆయన సానుకూలం గా స్పందించినట్లు నాయకులు పేర్కొన్నారు. త్వరలో హిందూపురం పర్యటనకు వచ్చి తగిన విధంగా స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ పేర్కొన్నారు.



### 'లర్న్ ఈజీ' ఎడ్యుకేషనల్

# యాప్‌ను తయారు చేసిన విద్యార్థి ధీరజ్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ధీరజ్ అనే విద్యార్థి 'లర్న్ ఈజీ' అనే ఎడ్యుకేషనల్ యాప్‌ను తయారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తన జన్మదినం సందర్భంగా ఆవిష్కరించాలనే ఉద్దేశ్యంతో గత 4 నెలల నుండి రోజుకు సుమారు 3 నుండి 4 గంటల సేపు శ్రమించి రాష్ట్రంలోని తన తోటి విద్యార్థులతో పాటు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారికోసం తాను నేర్చుకున్న కోడింగ్ ద్వారా ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సహాయంతో అత్యున్నత ప్రమాణాలతో సాంకేతిక అంశాలను జోడించి ఎంతో ప్రొఫెషనల్ గా లర్న్ ఈజీ అనే ఎడ్యుకేషనల్ యాప్ ను తయారు చేశాడు. ధీరజ్ తయారు చేసిన ఈ యాప్ గురించి జిల్లా విద్యాశాఖాధికారిణి మీనాక్షి దృష్టికి తీసుకెళ్లడంతో డిఇఓ స్వయంగా ధీరజ్ చదువుతున్న పాఠశాలకు వచ్చి ధీరజ్ ను ప్రత్యేకంగా అభినందించి ఈ యాప్‌ను డిఇఓ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ యాప్ ను ఒకసారి ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుంటే చాలు, ఎలాంటి ఇంటర్నెట్ అవసరం లేకుండానే వాడుకోవచ్చు. ఈ యాప్ అన్ని తరగతుల విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని సులభంగా నేర్చుకోవడానికి వీలుగా రూపొందించడం జరిగింది. ఈ యాప్ నందు ఇంగ్లీష్ గ్రామర్, సైన్స్ (6వ తరగతి నుండి 10వ తరగతి వరకు), జనరల్ నాలెడ్జ్, అర్థమెటిక్, రీజనింగ్ కి సంబంధించిన అంశాలను ఆసక్తికరంగా మరియు సులభంగా నేర్చుకోవడానికి వీలుగా రూపొందించడం జరిగింది. అలాగే ఇంగ్లీష్ లో ఉన్న



ప్రశ్నలు అర్థము కాకపోతే అక్కడే ఉన్న తెలుగు ఆప్షన్ క్లిక్ చేస్తే తక్షణమే తెలుగులోకి అనువదించబడుతుంది. ప్రతి పరీక్ష కు చివర్లో స్కోర్ కార్డు తో పాటు సర్టిఫికెట్ కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్ రూపొందించడానికి సుమారుగా పది లక్షల అక్షరాలతో 15000 లైన్స్ కోడ్ వ్రాయడం విశేషం. అలాగే తన చిన్న తనం నుండే ప్రతి సంవత్సరం తన జన్మదినం సందర్బంగా మొక్కలు నాటే కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ రోజు కూడా పాఠశాల ఆవరణలో డిఇఓ చేతుల మీదుగా మొక్కలు నాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.గోపాల్, గోరంట్ల మండల ఎంఇఓలు రెడ్డెప్ప, గోపాల్, పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆదాయానికి అందరి కృషి ఎంతో అవసరం

**- డిపో మేనేజర్ సత్యనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ ఆదాయాన్ని అందరి కృషి ఎంతో అవసరమని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా ధర్మవరం ఆర్టీసీ డిపోలో అత్యధిక డీజిల్ ను డ్రైవర్లు ఆదా చేస్తూ, డిపో అభివృద్ధికి తోడ్పడటం నిజంగా గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. గత మే నెలలో అత్యధిక డివిజన్ ను ఆదా చేసిన డ్రైవర్లలో ఎం.నారాయణ 95లీటర్లు ఆదా, కేఎంపిఎల్ 5.68, రెండవ స్థానంలో ఏ ముత్యాలప్ప ఆదా చేసిన డీజిల్ 70లీటర్లు, కేఎంపిఎల్ 5.51, ఉదయ ఫేస్లో ఏ. ఏ. నారాయణ, ఆధార్ చేసిన డీజిల్ 64 లీటర్లు. ఏఎంపిఎల్ 5.84 కలదని తెలిపారు. ఈ డ్రైవర్లను అందరూ ఆదర్శంగా తీసుకొని అధికంగా తీసుకొని రావాలని, ఆర్టీసీ ఆదాయానికి,అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. తదుపరి ఈ ముగ్గురిని వారు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రయాణికులను సురక్షితంగా చేర్చాలని, సంజీవపురం క్రాస్, గుట్టురు క్రాస్, పోట్ల మర్రి క్రాస్, పెదపల్లి క్రాస్, మందలపల్లి క్రాస్, కప్పల బండ క్రాస్, తగరకుంట క్రాస్, అదేవిధంగా అనంతపురం, పుట్టపర్తి, కర్నూల్,నంద్యాల, హిందూపురం వెళ్లే మార్గమధ్యంలో వచ్చే క్రాసుల వద్ద డ్రైవర్లు అతి జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని తెలిపారు. ప్రతి డైవరు మద్యపానం సేవించకుండా ఉండాలని, ఆర్టీసీ నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఆర్టీసీ డిపో ఆదాయానికి,అభివృద్ధికి కిందిస్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు అందరూ బాధ్యులే అని తెలిపారు. డ్రైవర్ల సమస్యలు ఏవైనా ఉన్నాయెడల నా దృష్టికి తీసుకొని రావాలని, తద్వారా పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రతి బస్సు డ్రైవరు సమయపాలన పాటించాలని, అప్పుడే ప్రయాణికులకు ఆర్టీసీ మీద పూర్తి నమ్మకం కలుగుతుందని తెలిపారు.

## కలత చెందిన మనసును

# కుదుట పరిచేదే సంగీతం

**- సంగీత గాయకురాలు పొలమడ సత్యదీప**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చాలా నచ్చింది నా మనసును కుదట పరిచే అమ్మ జోల పాట వంటిదే సంగీతం అని సంగీత గాయకురాలు పొలమడ సత్య దీవ తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ సంగీత దినోత్సవం యొక్క ప్రాధాన్యత, సంగీతంలోని పలు విషయాలను సంగీత కళాకారులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చతుర్వేదంలోని మూడవదైన సామవేదంలోని ఒక భాగమే సంగీతము అని అంటారని తెలిపారు. గీతము అనగా పాడుట సంగీతము అనగా శృతిలయలతో మంచిగా పాడుట అని అర్థం. ప్రతి మనిషికి ఉల్లాసము, ఉత్తేజములతో మనసును ఆహ్లాదపరుస్తూ తన్మయ తత్వాన్ని ఇచ్చే సరిగమపదనిసలను వివరంగా తెలిపారు. సంగీత శాస్త్రము అనేకమంది వాగ్దేవికాలను, పితామహులు, ప్రచారకులు జనంలోకి భక్తి తత్వాన్ని పెంచిన ఎందరో మహానుభావులకు సంగీత దినోత్సవం అంకితం చేయడం జరిగిందని తెలిపారు. తాను ఎంతో మందికి సంగీత శిక్షణను ఆన్లైన్ ద్వారా ఇస్తూ, రచయిత్రిగా, వీణ వాదినిగా, డాక్టర్ నంది అవార్డు, ఆధ్యాత్మిక రత్న, నేషనల్ సేవారత్న, శ్రీ వాసవి సేవా రత్న అను పురస్కారములను అవార్డులను పొందడం జరిగిందని తెలిపారు. సరిగమపదనిస ఈ శ్రద్ధ స్వరములను జీవజాలం నుంచి గ్రహించిన మహర్షులు ప్రసాదించిన సంగీత శాస్త్రము అనేకమంది వాగ్గేయకారులు, పితామహులు, ప్రచారకులు ప్రజల్లోకి భక్తి తత్వాన్ని పెంచడం జరిగిందని తెలిపారు. తాను రాష్ట్రంలోని జిల్లావ్యాప్తంగా పలు దేవాలయాలను సంగీత కచేరీలు, వాటి ప్రాధాన్యతలను వివరించడం జరుగుతున్నదని తెలిపారు. కావున ప్రతి తల్లిదండ్రులు, తమ పిల్లలకు సంగీతమును నేర్పుతూ భారతీయ సంస్కృతి కలలను విస్తరింప చేయాలని వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికుడికి గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగరంలోని గుత్తి రోడ్డు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో ఉత్తర ప్రదేశ్ కు చెందిన సమీర్ అనే కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. నగరంలోని ప్లైవుడ్ షాపులో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతను పనులు ముగించుకుని తన రూముకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు వెల్లడించారు. దీంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



### మంత్రి సవితమ్మ రాక

## సందర్భంగా ర్యాలీని జయప్రదం చేయండి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :**



ఆదివారం పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు చేనేత శాఖామంత్రి సవితమ్మ మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి రానున్న సందర్భంగా కర్ణాటక బార్డర్ నుండి చెక్ పోస్ట్ పాలసముద్రం మీదగా పెద్ద ఎత్తుల ర్యాలీ నిర్వహించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జనసేన మండల కన్వీనర్ సంతోష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, చిలమత్తూరు వెంకటేష్, వెంకటాచలం, లక్ష్మీనారాయణ, హరికృష్ణ, వీర మహిళ కావేరి లక్ష్మీనరసి, కే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బూదిలి పంచాయతీలో 'యోగా డే'



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని బూదిలి పంచాయితీలో సీడిపివో అనురాధ ఆదేశాల మేరకు యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ రజిత మాట్లాడుతూ ప్రపంచంలో యోగా దినోత్సవం జూన్ 20, 21, 22వ రోజుల్లో నిర్వహిస్తారని, మానసిక శారీరక దృఢత్వం కోసం యోగా మన రోజువారీ దినచర్యలో భాగంగా ఏర్పరుచుకోవాలని తెలియజేశారు. 21వ తేదిన ప్రతి అంగన్వాడీలో యోగా దినోత్సవం జరిపారు. ఈరోజు సెక్టార్ కేంద్రంలో బూదిలి, పాలసముద్రం అంగన్వాడీ కార్యకర్తలకు తాను ఆన్లైన్లో శిక్షణ తీసుకున్న యోగాసనాలను నేర్పుతూ వాటి వలన ఏ ప్రయోజనం చేకూరుతుందో కూడా తెలియజేసారు. వీటిలో వజ్రాసనం భుజంగాసనం, అర్ధభుజంగాసనం, నౌకాసనం, ఉత్కుఅవిపవనకాసనం, పశ్చిమోత్తనాసనం బటర్ ఫ్లై గురించి వివరించారు. అలాగే కంటిచూపు మెరుగు పరుచుకోవడం కోసం చేసే యోగాసనం గురించి క్షుణ్ణంగా వివరించి వీటిని రోజూ తమ దినచర్యలో భాగం చేసుకోవడంతో పాటు తమ లబ్ధిదారులకు నేర్పి వారిలో చైతన్యం కలిగించి వారు ఆచరించేలా చేయాలన్నారు. అంగన్వాడీకేంద్రానికి వచ్చే పిల్లలకు ప్రార్థనతో పాటు రోజూ పది నిమిషాలు ధ్యానం యోగాసనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రజితతో పాటు లక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, భార్గవి, దశాభయమ్మ, నంజమ్మతో పాటు బూదిలి, పాలసముద్రం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంత్రి సవితమ్మ

## పర్యటనను విజయవంతం చేయండి

**- మండల కన్వీనర్ సోమశేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ శాసనసభ్యురాలు ఎస్ సవితమ్మ మొట్టమొదటిసారిగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండకు నేడు ఆదివారం వస్తున్నారని మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి ఎన్డిఏ కూటమి సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరై పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకాలని మండల కన్వీనర్ సోమశేఖర్ పిలుపునిచ్చారు,
ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో సమావేశం నిర్వహించి, ఉదయం 10 గంటలకు ప్రతి ఒక్కరూ తమ వాహనాలలో జిల్లా సరిహద్దులోని బాగేపల్లి టోల్ ప్లాజా వద్దకు హాజరుకావాలని తెలిపారు. అలాగే మంత్రితో కలసి ర్యాలీగా పాలసముద్రం క్రాస్ మీదుగా పెనుకొండ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి ఒక్కరూ హాజరై ఘన స్వాగతంతో పాటు శుభాకాంక్షలు తెలపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్ రెడ్డి,మండల నాయకులు బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి అజ్మతుల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జయరామ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పెళ్ళాల చెరువు చంద్ర, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాసులు, పచ్చ అశోక్, అనుమోలు హరి, ఎస్ ఎల్ ఎన్ ట్రైలర్స్ జీనవాండ్లపల్లి లక్ష్మీనరసు, రాజారెడ్డి, తిరుపాల్, నరేష్ యాదవ్, మల్లికార్జున, నిమ్మల శ్రీధర్, వార్డు సభ్యులు నాగరాజు, బిజెపి నియోజకవర్గ నాయకులు బొట్టు శీన, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వెంకటాచలం, బోయ లక్ష్మీనారాయణ, హరి, జనసేన సంతోష్ వెంకటేష్, కావేరితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## శిరివరం తెలుగుదేశం నాయకులు గ్రామ సచివాలయంలో సమీక్ష సమావేశం

లేపాక్షి మేజర్ న్యూస్:- మండలం లోని శిరివరం గ్రామ పంచాయతీ సచివాలయంలో స్థానిక తెలుగుదేశం నాయకులు శనివారం నాడు గ్రామపంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గార్ల ఫోటోలను ప్రోటోకాల్ ప్రకారం పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిష్టప్ప, ఆవుల రెడ్డి, వెంకటేష్, సాలెహ, మంజునాథ్, దత్తాత్రేయ, రామకృష్ణప్ప, నక్కా మూర్తి, బాబా, రఘు, ఆజం, అనిల్ గంగాధర్,అంజన రెడ్డి, రమేష్, లక్ష్మీ నారాయణ,రవి, తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ పాఠశాలల్లో ఉచిత విద్య, వసతి కోసం 80 మంది గురుకుల విద్యార్థుల అర్హత

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కేంద్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న కార్పొరేట్ సీబీఎస్ఈ పాఠశాలల్లో 9, 11 తరగతులల్లో ఉచిత విద్య, వసతి కోసం దేశ వ్యాప్తంగా నిర్వహించిన" శ్రేష్ట" పరీక్షల్లో అనంతపురము, సత్యసాయి జిల్లాల్లోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల నుండి 80 మంది అర్హత సాధించారని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 30 మందికి 3000 లోపు ర్యాంకు వచ్చిందని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులల్లో బి. పప్పురు గురుకులం నుండి 2 ,హిందూపూర్ బాలురు నుండి 7, కురుగుంట గురుకులం18, హిందూపురం బాలికలు 3, కొర్రపాడు 4, తిమ్మాపురం 1, మలుగూరు1 , ఉరవకొండ 4 , అమరాపురము 3 విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. సీట్లు సాధించడానికి తోడ్పడిన ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిపై 24న బైకు ర్యాలీ

**- కలెక్టరేట్ ప్రజాస్పందనలో దళిత, విద్యార్థి సంఘాలతో వినతి**

**-ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు ఉల్లికల్లు రమణ**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలో శ్రీచైతన్య విద్యాసంస్థల్లో చదువు పేరుతో విద్యార్థుల తల్లితండ్రుల నుంచి అధిక ఫీజు వసూళ్ళు, పుస్తకాలు పేరుతో జరుగుతున్న దోపిడిని వ్యతిరేకిస్తూ ఈనెల 24న అనంతపురము నగరంలో ఏపీ ఎమ్మార్పీఎస్, అనుబంద సంఘాలు, విద్యార్థి,యువజన సంఘాలతో కలసి బైకు ర్యాలీ నిర్వహిస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు ఉల్లికల్లు రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత నగరంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా స్పందనలో జిల్లా కలెక్టర్‌కు వినవినతిపత్రం అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ సంబరాలు

కదిరి (అమడగూరు), మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు దేవాలయాలు వంటివని సిడిపిఓ వరలక్ష్మి పేర్కొన్నారు. శని వారం మండల పరిధి లోని కొట్టువారిపల్లి సెక్టర్ పరిధిలోని గ్రామాలైన అన్ని అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రాడ్యు యేషన్ సంబరాలు వైభవంగా నిర్వహిం చారు. అందులో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో చదువుకుం టున్న చిన్నారులకు పోషకాహారం తో పాటు, చిన్నారులను ఆటపాటలతో అలరిం చేందుకు వారికి తగిన ప్రోత్సాహక, బహుమ తులతో పాటు, అంగ న్వాడి కేంద్రాలకు వచ్చే విధంగా చిన్నా రులను ప్రోత్సహించేం దుకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించి నట్లు ఆమె తెలిపారు. అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా పూర్వ ప విద్యను చిన్నారులకు అందించడం ద్వారా ముందు ఉన్న త విద్యను చదవడానికి అంగన్వాడి కేంద్రాలు దోహదపడతాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు, చిన్నా రులను అంగనవాడి కేంద్రాలకు పంపాలని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగాదేవి, అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన



పుట్టపర్తి మేజర్ న్యూస్: బాలల హక్కులు పరిరక్షణ మరియు చట్టాలపై అందరికీ అవగాహన అవసరమని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి లక్ష్మీ కుమారి పేర్కొన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగమైన జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. బాలల హక్కుల పరిరక్షణ, బాలల చట్టాలపై జిల్లాలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు, స్పెషల్ ఆఫీసర్లు కేజీబీవీ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ అభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీకుమారి మాట్లాడుతూ బాలుల హక్కుల పరిరక్షణ అనేది అందరి బాధ్యత అని, భారత దేశంలో 39% బాలురు ఉంటున్నారని, బాలల చట్టాల పై అధికారులు అవగాహన కలిగి ఉండాలనే ఆలోచనతో ఈ ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. బాలుల హక్కుల పరిరక్షణ, బాలలపై లైంగిక దాడుల నిరోధక చట్టం 2012, బాలల న్యాయ చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 నియమ నిబంధనల గురించి జిల్లా పరిరక్షణ అధికారి మహేష్, డిసిపిఓ, ప్రొటెక్షన్ ఆఫీసర్లు నాగలక్ష్మి, మురళీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ శివ రంగ ప్రసాద్ బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నిర్మల జ్యోతి, డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రావు, సర్వ శిక్ష అభియాన్ గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సంపూర్ణ, డిసిపియు సిబ్బంది శిశు గృహ సిబ్బంది జిల్లా నందలి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ , స్పెషల్ ఆఫీసర్లు కేజీబీవీ పాల్గొన్నారు.

## టిడిపి ఘనవిజయం సాధించినందుకు ప్రత్యేక పూజలు



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మానేపల్లి గ్రామం తెలుగు దేశం నాయకులు కురుబ రామాంజనేయులు రాష్ట్రంలో తెలుగుదేశం ఘనవిజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అయితే మానేపల్లి దగ్గర్లో ఉన్న కర్ణాటక రాష్ట్రం జగరెడ్డిపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాదాలు పంచి పెడతానని ఎన్నికల సమయంలో మొక్కుబడి చేసుకోవడం జరిగింది. అయితే ఇటీవల ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం అఖండ విజయం సాధించింది నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం అసెంబ్లీ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో శనివారం నాడు ఉదయం లేపాక్షి మండల తెలుగుదేశం కన్వీనర్ జయప్ప, తెలుగుదేశం సీనియర్ నాయకులు పాపిరెడ్డి ఆధ్వర్యంలో రామాంజనేయులు, మానేపల్లి తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున జగిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కుబడి ప్రకారం 101 టెంకాయలను కొట్టి , అన్న ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో రాష్ట్ర అభివృద్ధి సాధించాలని శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు నిండుగా ఉండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ దేవుని ప్రార్థిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మానేపల్లి పంచాయతీ నాయకులు మాజీ ఎంపిటిసి రామచంద్ర, మాజీ సర్పంచ్ నారాయణప్ప,టి. హనుమంతరాయప్ప, కే.విజయ్ కుమార్, భాస్కర్ రెడ్డి, హెచ్ఆర్ గంగాధరప్ప, చిన్న హనుమంతు, కే పి కిష్టప్ప, వెంకటాపురం అశ్వత్త, బెస్త రఘు, పి.రామంజి, తిప్పన్న, ఐ టి డి పి నరసింహమూర్తి,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు చుక్కలు చూపెడుతున్న గుంతలు

**- అధ్వానంగా మారుతున్న కదిరి - పులివెందుల ప్రధాన రహదారి - రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి వాహనదారులు**



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి- పులివెందుల ప్రధాన రహదారి వాహనదారులకు చుక్కలు చూపెడు తోంది. చినుకు పడితే చాలు పెద్దపెద్ద గుంతలు రోడ్డుపై ఏర్పడి వాహదారులు నరకయాతన అనుభ వించాల్సి వస్తుంది. ముఖ్యంగా కదిరి మున్సిపల్ పరిధిలోని కూటగుళ్ళ నుండి కదిరి రూరల్ మండలం అల్లంపూర్ వరకు ఉన్న రోడ్డు అద్వానంగా మారింది. ఇవాళ కురిసిన వర్షాలకు కదిరి పులివెందుల ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం వల్ల వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. గుర్రాల వంక వద్దనున్న బ్రిడ్జికి అనుకొని రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు వాహనాన్ని ఎటు నడపాలో అంటూ తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. రాత్రిపూట అయితే మరింతగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఈ రోడ్డు గుండా ప్రతిరోజు వేలాది వాహనాలు వచ్చి వెళ్తుంటాయి. ముఖ్యంగా వైఎస్ఆర్ జిల్లా ముద్దనూరు నుండి బెంగళూరుకు నిత్యం సిమెంట్ లారీలు వెళ్తున్నాయి. పెద్ద వాహనాలు వెళ్లడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని పలువురు వాపోతున్నారు. గతంలో రోడ్డుపై చిన్న గుంత ఏర్పడితే ఆర్ అండ్ బి అధికారులు వచ్చి పూడ్చేవారని ప్రస్తుతం పట్టించుకునే వారు లేరని వాహనదారులు వాపోతున్నారు. వర్షం కురిస్తే బ్రిడ్జి పైన రోడ్డు దెబ్బ తినడం వల్ల గుంతల్లో నీరు చేరడంతో ఇక్కడ పడతామునని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. ఇలాగే అల్లంపూర్ వరకు రోడ్డు గుంతల మయంగా మారిందని, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చేల అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## 24న కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్**

అనంతపురము మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై ఆర్జీలు స్వీకరించుటకు ఈనెల 24న సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పై వచ్చే ప్రజలు తమ ఆర్జీలను ఆన్‌లైన్ నమోదు కోసం కలెక్టరేట్‌కు వచ్చేటప్పుడు ఆధార్‌కార్డును వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

# రెవిన్యూ ఉద్యోగుల సేవలు నిరుపమానం..

## – విధుల్లో అలసత్వం వద్దు : జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి మేజర్ న్యూస్: జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలో అన్ని శాఖలతో పాటు రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ సేవలు ఎంతో నిరూపమానమని, విధుల్లో ఎలాంటి ఆలసత్వం ప్రదర్శించవద్దని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య తో కలిసి కలెక్టరేట్ లోని ముఖ్య విభాగాల అధికారులు,వివిధ హెూదాల్లో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందితో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై నిరంతరం శక్తివంచన లేకుండా రెవెన్యూ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జిల్లా యంత్రాంగానికి సేవలందిస్తుంటారని కొనియాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ యంత్రాంగం ఎల్లవేళలా ముందుండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇటీవల కాలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జాయింట్ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన విభాగం, శాంతి భద్రతలు, సమన్వయ విభాగాలు (1,2), భూ సేకరణ, రీ సర్వే, ఎన్నికల విభాగం, ఆర్వోఆర్ తదితర విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు ఉద్యోగ సిబ్బంది పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్, డివిజన్ ఆర్డీవోలు, తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో ఉన్న




సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించి ఫైళ్లను పూర్తి చేయాలన్నారు. మూడు నెలల కాలం నుండి ఎన్నికల నిర్వహణ దృష్ట్యా అపరిష్కృతంగా ఉన్న పరిపాలనాపరమైన విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందన ఫిర్యాదుల పరిష్కారములు, విపత్తు, కె ఆర్ సి సి, భూసేకరణ వివరాలు, పెండింగ్ బిల్లులు, ప్రముఖుల పర్యటనలు, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు తదితర నిర్వహణలో ఉన్న పెండింగ్ పనులు,వివిధ పన్నుల వసూలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. కలెక్టరేట్ లోని వివిధ విభాగాల్లో ఫైల్స్ ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. అనంతరం ఉభయ జిల్లాగా విభజన నేపథ్యంలో జిల్లా నుంచి అనంతపురం జిల్లా నుండి శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ కి రావలసిన సూపర్టెండెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు విధులు నిర్వర్తించాల్సి ఉందని, అందువల్ల సిబ్బంది కొరతను వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని పలు విభాగాల ఉద్యోగ సిబ్బంది జాయింట్ కలెక్టర్ ను కోరారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఓ. రామాంజనేయరెడ్డి, శాంతి భద్రతల విభాగం సూపరింటెండెంట్ వసుంధర ,ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి..

## – మంత్రులను కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

పుట్టపర్తి మేజర్ న్యూస్:పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి సహాయ సహకారాలు అందించాలని పుట్టపర్తి నఎమ్మెల్యే పల్లె సింధూర పలువురు మంత్రులను కోరారు. అమరావతి లోని సచివాలయంలో ఉన్న పలువురు మంత్రులను శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు కలిశారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , చేనేతబిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ,మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ ,ఎన్ఆర్ఐ సెర్ప్ , ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి లతో పాటు పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని పలువురు మంత్రులను కోరారు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అనంతపురం ఉమ్మడి



జిల్లాకు చెందిన పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్ ,సవిత ను పల్లె సింధూర రెడ్డిగా కలసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు మాజీ మంత్రి వెంట అన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేదని ,నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం వాటికి నిధులు అందజేసి వసతుల కల్పనకు చొరవ చూపాలని ఆమె కోరారు. దశలవారీగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందజేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని పలువురు మంత్రులు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు.

### అసెంబ్లీలో అడుగు పెట్టడం మరుపురాని ఘట్టం..

అతి చిన్న వయసులో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం రాష్ట్రానికి అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాను అసెంబ్లీలో అడుగు పెట్టడం జీవితంలో మరుపురాని ఘట్టం గా నిలుస్తుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర అభివర్ణించారు. ఇది తనకు చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు.పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైనందున ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని చిరకాలం గుర్తుపెట్టుకుంటానని ,మా కుటుంబం ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటుందన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు

# బోడిగానిదొడ్డి గ్రామస్తులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం మేజర్ న్యూస్ : జాతీయ రహదారి 544–డికి సంబంధించి ఎన్.హెచ్.ఏ.ఐ చట్టం ప్రకారం బోడిగానిదొడ్డి గ్రామ స్తులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత



అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ రహదారి 544–డికి సంబంధించి బుక్కరాయసముద్రం మండలం బోడిగానిదొడ్డి గ్రామంలో భూ నష్టపరిహారం పంపిణీపై ఆర్బిట్రేషన్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 544–డి జాతీయ రహదారికి సంబంధించి బుక్కరాయసముద్రం మండలం బోడిగానిదొడ్డి గ్రామంలో సర్వేనెంబర్ 112–2లో 0.60 ఎకరాల భూమికి అవార్డు అయ్యాక నష్టపరిహారం అందించలేదని, గ్రామానికి చెందిన పట్టాదారులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఈరోజు సమావేశం నిర్వహించామన్నారు. గ్రామానికి చెందిన భూమి, ఇళ్లు కోల్పోయిన పట్టాదారులతో మాట్లాడి వారికి ఏం కావాలో తెలుసుకొని ఎన్.హెచ్.ఏ.ఐ పిడి, ఆర్డీఓ, తహసీల్దార్ లతో చర్చించి ఎన్.హెచ్.ఏ.ఐ చట్ట ప్రకారం వారికి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్ కుమార్, అనంతపురం ఆర్డిఓ జి.వెంకటేష్, బుక్కరాయ సముద్రం తహసిల్దార్, సింగనమల సబ్ రిజిస్టర్, బోడిగానిదొడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండ కింద తండాలో ఏరువాక పౌర్ణమి..

కదిరి, మేజర్ న్యూస్ :ఏరుపాక పౌర్ణమి సందర్భంగా కదిరి మండలంలో కొండ కింద తండాలో శనివారం ఘనంగా జరుపుకో వడం జరి గింది.భారత దేశం వ్యవసాయంలో ఏరువాక పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. ప్రాచీన కాలం నుండి రైతులు ఏరువాక పౌర్ణమి సందర్భంగా తమ పంట పొలాల్లో పూజ నిర్వహించి ఆ రోజు నుంచి పంట పొలాల పనులను ప్రారంభించే వారు కానీ గడిచిన కొంతకాలంగా వ్యవసాయంలో యాంత్రికరణ విపరీతంగా పెరిగిపోవడంతో ఈ పద్ధతులు మర్చిపోతున్నారని బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పంట పండించే రైతు భూ మిని తల్లిగా భావించి పూజ చేయాలని ఇది మర్చిపోవడంతో నేడు పంటలు సరిగా పడటం లేదని ప్రతి రైతు భూమిని ఒక తల్లిగా భావించాలని ఆయన



సూచించారు. జిల్లాలో వేరుశనగ పంట ఎక్కువ వేస్తున్నారని పంట మార్పి డిచేయడం ద్వారా పంట దిగుబడి అధి కంగా వస్తుందని వారు సూచించారు. వ్యవసా యంలో రసాయన ఎరువుల ప్రాధాన్యత పెరిగిపోవడంతో భూమిలో సారం నశిం చిపోతుందని భూమి లో ఉన్నటువంటి పోషకాలు నశించిపో యి పంటలు సరిగా పండడం లేదని ఆయన తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవ సాయం వైపు రావాలని , ప్రకృతి వ్యవసా యం ద్వారా భూమిని కాపాడుకొని భూమి సారవంతం చేసి పంటలు పండించాలన్నారు. ఒకప్పుడు రైతు వ్యవసాయం ద్వారా ప్రజలకు ఆహార ధాన్యాలు పండించే వాళ్ళని,నేడు రైతులు వ్యవసాయం ద్వారా కేవలం ఆదాయం కోసమే పంటలు పండిస్తున్నారని దీనికోసం అధిక రసాయనాలు వాడడం ప్రజల ఆరోగ్యాలు కూడా పాడవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ కింద తాండ సర్పంచ్ పార్వతి బాయి, మంగే నాయక్ ,బిజెపి మండల అధ్యక్షుడు మురళీధర్, బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ హనుమంత రెడ్డి, ఆంజనేయులు, రామంజులరెడ్డి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.